ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
5★★★ జిల్లా వార్తలు
శనివారం 16 నవంబరు 2024





వేములవాడలో జ్వాలాతోరణం కార్యక్రమానికి తరలివచ్చిన భక్తులు

వైభవంగా 'కార్తీకపౌర్ణమి'

● భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేములవాడ రాజన్న క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జ్వాలా తోరణం చేపట్టారు. ఆలయాల్లో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.

7,8లో



కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

న్యూస్ బాక్స్

ఘనంగా తులసీ కల్యాణం

ఎల్లారెడ్డిపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు గొల్లపల్లి, బొప్పాపూర్, నారాయణపూర్, బండలింగంపల్లి, వెంకటాపూర్, అల్మాస్‌పూర్ తదితర గ్రామాల్లోని ఆలయాల్లో శుక్రవారం వేకువ జామున ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. మహిళలు దీపాలను వెలగించారు. తులసీ కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

నేడు ఇషా గ్రామోత్సవ్

సిరిసిల్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశంలో క్రీడాస్ఫూర్తిని నింపే దిశగా గ్రామోత్సవ్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా సిరిసిల్ల మినీ స్టేడియంలో పురుషులకు 16, 17 రెండు రోజులపాటు వాలీబాల్ పోటీలు నిర్వ హించనున్నామని, ఐఎస్‌హెచ్‌ఏ.సీవో/జీఆర్ ఎం-ఆర్ ఈజీఎ స్-టీ ఈ ఎ ల్ లో ఉచితంగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు 83000 30999లో సంప్రదించాలని పేర్కొన్నారు.

కరాటే బెల్టుల ప్రదానం

సిరిసిల్ల టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : సమీరాయ్ గొజిరియో కరాటే అకాడమి ఆధ్వర్యంలో శుక్రవారం సిరిసిల్ల పట్టణంలో అకాడమి విద్యార్థులకు బెల్ట్‌టెస్టులను నిర్వహించి బెల్టులను ప్రదానం చేశారు. సాన్విక, శ్రావ్యరెడ్డి, శివసాత్వికరెడ్డి బ్లాక్ బెల్టులు సాధించారు. ఈ కార్యక్రమంలో అకాడమి ఇన్‌చార్జి, కరాటే మాస్టర్ ఎండీ సమీనా పాల్గొన్నారు.

'ఉపాధి' పనులకు కసరత్తు

- 2025-26 సంవత్సరానికి పనుల గుర్తింపునకు గ్రామ సభలు
- వ్యవసాయ ఆధారిత పనులపై ప్రత్యేక దృష్టి
- ఈ సారి ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి అవకాశాలు
- జిల్లాలో 2 లక్షల 677 మంది కూలీలు



జిల్లాలో ఉపాధిహామీ గ్రామ సభలు

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

ఉపాధిహామీ పనులు గ్రామీణ ప్రాంతాల్లోని వలసలకు అడ్డుకట్ట వేస్తున్నాయి. ఉన్న ఊళ్లోనే ఉపాధి పొందే వీలు కలుగుతోంది. వ్యవసాయ కూలీలు, మహిళలకు ఉపాధిహామీ పనులతో ఆర్థిక వెసులుబాటు చేకూరుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2 లక్షల 677 మంది కూలీలకు ఉపాధిపని లభిస్తోంది. ఇందుకోసం అధికారులు ప్రతీ సంవత్సరం గ్రామసభలు నిర్వహించి లేబర్ బడ్జెట్‌ను రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా 2025 - 2026 ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన పనుల రూపకల్పనకు శ్రీకారం చుట్టారు.

ఈ నెల చివరిలోగా ఉపాధిహామీ యాక్షన్ ప్లాన్ పూర్తి చేయనున్నారు. వచ్చే సంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టబోయే పనులు గుర్తించడంతో కార్మిక బడ్జెట్‌ను జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు రూపొందిస్తున్నారు. ఇందుకోసం గ్రామాల్లో రైతులు, ప్రజాప్రతినిధులు, ఉపాధి కూలీలతో గ్రామసభలు నిర్వ హించి స్థానికంగా జీవనోపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులను గుర్తిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ మంది కూలీలకు పనులు కల్పించడంపై దృష్టి పెట్టారు.

ఉపాధిహామీ పనుల్లో ట్రాన్స్ జెండర్లు

ట్రాన్స్ జెండర్లు సమాజంలో గౌరవ పదంగా జీవించే దిశగా జాతీయ ఉపాధిహామీ పథకంలోనూ అవకాశాలు కల్పిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఉపాధి అవకాశాలు మెరుగు పర్చే దిశగా పలు కార్యక్రమాలను ట్రాన్స్ జెండర్ల కోసం ఏర్పాటు చేస్తున్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఎలాంటి వివక్షా చూపకుండా జాబ్‌కార్డులను మంజూరు చేయ డంతోపాటు ఉపాధిహామీ పనులను అప్పగించను న్నారు. ఇప్పటికే గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు ఈ మేరకు ఆదేశాలు అందాయి. జిల్లాలో 255 గ్రామ పంచాయతీల్లో ఏ గ్రామంలో ట్రాన్స్ జెండర్‌లు ఉన్నారు. ఎంతమంది ఏ విధంగా ఉపాధి పొందుతున్నారనే వివరాలను సేకరిస్తున్నారు. ట్రాన్స్ జెండర్లను గుర్తించి ఆధార్ కార్డు ఆధారంగా జాబ్‌కార్డు ఇవ్వనున్నారు. ఒక గ్రామంలో ఇద్దరికంటే ఎక్కువ ఉంటే వారిని ఒక గ్రూప్‌గా ఏర్పాటు చేస్తారు. ట్రాన్స్‌జెండర్లకు భరోసా ఇచ్చే విధంగా ఉపాధి కల్పిస్తున్నారు.

వ్యవసాయ పనులపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో వచ్చే సంవత్సరంలో ఉపాధి పనుల్లో వ్యవసాయ ఆధారిత పనులకు ప్రాధాన్యం ఇచ్చే దిశగా పనులను గుర్తిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 60 శాతం వ్యవసాయానికి సంబంధించిన పనులు, 40 శాతం ఇతర పనులను ఎంపిక చేస్తున్నారు. వ్యవసాయానికి సంబంధించిన నీటి కుంటలు, పంటకాలువల నిర్మాణం, బావులు, చెక్‌డ్యాంలు, కాలువల...

మిగతా 8లో

సాధారణ ప్రజలకు పురుగుల మందులు విక్రయించవద్దు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వర్లు

చందుర్తి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : సాధారణ ప్రజలకు పురుగుల మందులు విక్రయించవద్దని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఇటీవల కాలంలో మండలంలోని మల్యాల, మూడపల్లి గ్రామాల్లో సాధారణ వ్యక్తులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడంతో చందుర్తి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం మండలంలోని ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగుల మందులను కేవలం రైతులకు మాత్రమే విక్రయించాలని సూచించారు. పురుగుల మందు కొనుగోలుకు వచ్చే వ్యక్తులను గమనించాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్సై బాపు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఘనంగా బిర్సా ముండా జయంతి

మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

8

సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి



బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

- 20న జిల్లాకు సీఎం రాక
- అధికారులతో మంత్రి సమీక్ష

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

6

గ్రూప్-3 పరీక్షలకు పటిష్ఠ బందోబస్తు

- నిమిషం నిబంధన అమలు - ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈనెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్షలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో గ్రూప్ -3 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ, తంగళ్లపల్లిలో 25 కేంద్రాల్లో 7062 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు, ఇంటర్ నెట్ సెంటర్లు మూసి వేయాలన్నారు. చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు ఉండవద్దన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద నుంచి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు నిర్ణీత సమాయాని కన్నా ముందే చేరుకోవాలన్నారు. పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి 12 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను అనుమతించరన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి బ్యాగులు, సెల్‌ఫోన్‌లు, స్మార్ట్ ఫోన్లు, వాచ్‌లు, క్యాలిక్యూలేటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. అభ్యర్థుల వెంట హాల్‌టికెట్, పెన్ మాత్రమే తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రంలో మొబైల్ ఫోన్లు, లాప్‌టాప్స్ పెట్టుకోవడానికి ఎలాంటి క్లాక్ రూం సదుపాయాలు ఉండవన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌లో ఉన్న అన్ని సూచనలు తప్పకుండా చదువుకొని పాటించాలన్నారు. హాల్ టికెట్‌తోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీచేసిన గుర్తింపు కార్డులు వెంట ఉంచుకోవాలన్నారు. పరీక్షకు బయో మెట్రిక్ అటెండెన్స్(ఆధార్ వేలిముద్రలు) తప్పనిసరన్నారు. ప్రాథమిక పరీక్షకు బయోమెట్రిక్ వేలిముద్రల హాజరు నమోదు చేస్తారన్నారు. మెహిందీ, టాటూలు వేసుకొని రావద్దన్నారు. విద్యార్థులకు తాగు నీరు అందుబాటులో ఉంటుందన్నారు. పరీక్ష వేళలు ముగిసే వరకు అభ్యర్థులు హాల్‌లోనే ఉండలన్నారు. అభ్యర్థులు తమ రూం నంబరు, కేటాయించిన సీటు వద్దకు చేరుకొని ప్రశ్నాపత్రం కోడ్‌ను పరిశీలించుకోవాలన్నారు. అభ్యర్థులు, విధి నిర్వహణలో ఉన్నవారిని తప్పా ఎవరినీ మేయిన్‌గేట్ దాటి లోపలికి అనుమతించరన్నారు. అభ్యర్థులందరినీ క్షుణ్ణంగా తనిఖీచేసి పరీక్ష కేంద్రంలోకి పంపించనున్నట్లు చెప్పారు. పరీక్షాకేంద్రాల చుట్టుపక్కల పోలీసువారు సూచించిన ప్రదేశాల్లో వాహనాలను పార్క్ చేసుకోవాలన్నారు.

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి జాతర



స్వామివారి దర్శనానికి బారులుదీరిన భక్తులు

రుద్రంగి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : రుద్రంగి మండల కేంద్రంలోని ప్రహ్లాదపర్వతంపై వెలిసిన లక్ష్మీ నర్సింహస్వామి జాతర వైభవంగా సాగుతోంది. ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి తిరునాళ్లు, గరుడ సేవ, రాత్రి వైష్ణవుల యాక్షజ్ఞానం ఆకటుకున్నాయి. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కొమిరె శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

ఘనంగా వేంకటేశ్వరుడి కల్యాణోత్సవం





రామన్నపేటలో పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏనుగు మనోహర్‌రెడ్డి

చందుర్తి, నవంబరు 15, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందుర్తి మండలం రామన్నపేట వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి స్వామివారి ఉత్సమూర్తుల విగ్రహాలను గ్రామస్థులకు వితరణగా ఇచ్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్ దుమ్మ అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు పొద్దుపొడుపు లింగరెడ్డి, సంతపురి బాలకృష్ణ రెడ్డి, పోతరాజు నగేష్, బైరగొని రమేష్, సిరికొండ మల్లయ్య, ఎనుగుల శ్రీనివాస్, కమలాకర్, శ్రీనివాస్ రెడ్డి, లచ్చిరెడ్డి, నరేష్, అజయ్, జనార్దన్, రాజిరెడ్డి, రాము, మహేష్ భగవాన్ పాల్గొన్నారు.

రమణీయం.. వేణుగోపాలస్వామి రథోత్సవం



రథోత్సవానికి హాజరైన భక్తులు(ఇన్‌సెట్‌లో) గరుడ వాహనంపై స్వామివారు

ఎల్లారెడ్డిపేట, నవంబరు15(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వేణుగోపాలస్వామి, రుక్మిణి, సత్యభామల ఉత్సవ విగ్రహాలను గరుడ వాహనంపై ఊరేగించారు. మహిళలు మంగళహారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఆలయం నుంచి వారిని జాతర మైదానానికి తీసుకొచ్చారు. రథంపై ఉత్సవమూర్తులను ప్రతిష్ఠించారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణగౌడ్, కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరాబేగం స్వామివారిని దర్శించుకున్నారు. లడ్డూ వేలంలో భక్తులు పోటాపోటీగా పాల్గొన్నారు. వేలాది మంది రాత్రి వరకు స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. మండల కేంద్రంతోపాటు వీర్నపల్లి, గంభీరావుపేట, ముస్తాబాద్, కోనరావుపేట, సిరిసిల్ల, తంగళ్లపల్లి మండలాల నుంచి ప్రజలు భారీగా తరలి వచ్చారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐ శ్రీనివాస్, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి ఎస్సైలు రమాకాంత్, శివకుమార్, ఎల్లాగౌడ్ నేతృత్వంలోని పోలీసులు భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. ఆలయంలో మహా పూర్ణాహుతి, చక్రస్నానం, నాగవల్లి, ఏకాంత సేవతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

● రథోత్సవంలో ఇరు వర్గాల నడుమ ఘర్షణ నెలకొంది. గతంలో లడ్డూ వేలంలో డబ్బులు చెల్లించని విషయంలో గొడవ చోటు చేసుకుంది. డబ్బులు చెల్లించిన తర్వాతే తిరిగి వేలం నిర్వహించాలని పట్టుబట్టారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఇరు వర్గాలను శాంతింపజేయడంలో సద్దుమణిగింది.



స్వామివారిని దర్శించుకుంటున్న నాయకులు

స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి

- జిల్లా పరిషత్ సహా అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలి
- నేత కార్మికులకు కాంగ్రెస్ అండ
- ఆత్మహత్యలు పరిష్కారం కాదు.. సంక్షేమ పథకాలు అందిస్తాం
- 20న వేములవాడ క్షేత్రానికి సీఎం రాక
- మంత్రి పొన్నం ప్రభాకర్



గ్రంథాలయ చైర్మన్‌ను అభినందిస్తున్న మంత్రి పొన్నం, విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని, జిల్లా పరిషత్ సహా అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలని బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సిరిసిల్లలో కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మె ల్యే, పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యాయని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నీ స్థానాలు కైవసం చేసుకోవాలని అన్నారు. పదేళ్లు సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ బతికి ఉండడానికి కష్టపడిన అందరికి అభినందనలని, శ్రమపడిన కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగు తుందని అన్నారు. సిరిసిల్ల, వేములవాడలో ఉన్న కార్య కర్తలకు లోటు రాకుండా చూసుకుంటామన్నారు. పార్ల మెంట్ ఎన్నికల్లో మన అభ్యర్థి ప్రకటన కొంత ఆలస్య మైందని, ఓడిపోయినా అనుకున్న స్థాయిలో కష్టపడ్డామని అన్నారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని కాంగ్రెస్ కైవసం చేసుకునేలా కష్టపడాలన్నారు. అధికా రంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ.5 లక్షల నుంచి 10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ అందిస్తున్నామని చెప్పాలన్నారు. రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, టెక్నికల్‌గా మిగిలి పోయిన వారికి డిసెంబరులోగా రుణమాఫీ జరుగు తుందని అన్నారు. రూ.2 లక్షల పైగా రుణం ఉన్నవారు మిగతాది చెల్లిస్తే షెడ్యూల్ ప్రకారం రుణమాఫీ అవుతుం దన్నారు. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో సిరిసిల్ల జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలన్నారు. నెహ్రూ జయంతి సందర్భంగా గ్రంథాలయవారోత్సవాలు నిర్వహిస్తున్నామని, పుస్తకాలు చదివే అలవాటు విద్యార్థి దశనుంచే అలవాటు చేయాలని అన్నారు. నిరుద్యోగులకు అవసరమయ్యే పుస్తకాలు లైబ్రేరీలో అందుబాటులో ఉండాలని, పోటీ పరీక్షల్లో జిల్లా నుంచి ఎక్కువగా ఉద్యోగాలు సాధించే విధంగా చైర్మన్ చూడాలని అన్నారు.

ప్రజాస్వామ్యంగా పాలన

'ప్రజాస్వామ్యంగా పరిపాలిస్తున్నాం. బీఆర్ఎస్, బీజేపీ ఏ పార్టీయైనా, ఎవరైనా కాంగ్రెస్ విధానాల మీద నిరసనలు

మిగతా 8లో

క్రైం కార్నర్

పాదచారుల పైకి దూసుకువెళ్లిన కారు

- ప్రమాదంలో ముగ్గురి మృతి- మరొకరికి గాయాలు



నుజ్జునుజ్జయిన కారు



వెంకట్‌రెడ్డి(ఫైల్)

తిమ్మా పూర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారు రాజీవ్ రహదారిపై శుక్రవారం రాత్రి పక్క నుంచి నడుచుకుంటూ వెళుతున్న ముగ్గురు బిహర్ కూలీలపైకి వెనుక నుంచి వచ్చిన కారు దూసుకు వెళ్లింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వలస కూలీలు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. కారు నడుపుతున్న వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎల్ఎండీ పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో గల ఓ రైస్ మిల్లులో బిహర్ కూలీలు ధీరజ్‌కుమార్(23), సికిందర్ మండల(25), లక్ష్మణ్‌కుమార్ కొంత కాలంగా పని చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం పనుల నిమిత్తం బయటకు వచ్చి తిరిగి రైస్ మిల్లుకు రాజీవ్ రహదారి పక్క నుంచి నడస్తూ వెళుతున్నారు. ఆ సమయంలో కరీంనగర్ నుంచి హైదారాబాద్ వెళుతున్న కారు అతివేగంగా నడుచుకుంటూ వెళుతున్న వారిపైకి దూసుకువెళ్లింది. ఈ ప్రమాదంలో ఎ ధీరజ్‌కుమార్(23), సికిందర్ మండల(25) తీవ్ర గాయాలతో సంఘటన స్థలంలోనే మృతి చెందారు. వారితో పాటు న్న లక్ష్మణ్‌కుమార్‌కు గాయాలయ్యాయి. అతి వేగంగా పాదచారులపైకి దూసుకు వెళ్లిన కారు పక్కనే ఉన్న రెండు పిల్లర్లకు ఢీకొని నిలిచిపోయింది. కారు నడుపుతున్న సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తాడూరు వెంకట్‌రెడ్డి(53)కి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. వెంకట్ రెడ్డి కరీంనగర్ వెళ్లి తిరిగి ఇంటికి వెళుతుండగా కొత్తపల్లి గ్రామ శివారులో చీకటిలో ఈ ప్రమాదం చోటుకుంది. మృతి చెందిన ఇద్దరు బిహర్ కూలీలకు వివాహం కాలేదు. తాడూరు వెంకట్‌రెడ్డికి భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ముగ్గురు కూతుళ్లకు పెళ్లిళ్ల చేశాడు. ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎల్ఎండీ ఎస్సై తాండ్ర వివేక్, బ్లూకోల్ట్స్ సిబ్బంది సురేష్, మల్లి కార్జున్ క్షతగాత్రులను స్థానికుల సహాయంతో ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివేక్ తెలిపారు.

మద్యం మత్తులో యువకుడి వీరంగం

- ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసం



ధ్వంసమైన ఆర్టీసీ బస్సు అద్దం



మద్యం మత్తులో యువకుడు

కోరుట్ల రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పైడిమడుగు గ్రామంలో మద్యం మత్తులో ఓ యువకుడు శుక్రవారం వీరంగం సృష్టించి ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసం చేశాడు. కోరుట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు పైడిమడుగు మీదుగా రాయికల్‌కు మధ్యాహ్నం సమయంలో బయల్దేరింది. పైడిమడుగు గ్రామ పంచాయతీ సమీపంలోని బస్టాండ్ వద్ద ప్రయాణికులను ఎక్కించుకున్న డ్రైవర్ బస్సును రాయికల్ వైపు తీసుకెళ్లాడు. మార్గమధ్యలో బస్సు వెళుతున్న సమయంలో ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై వచ్చి బస్సును అడ్డుకున్నాడు. గమనించిన బస్సు డ్రైవర్ బస్సును పక్కకు నిలిపాడు. మద్యం మత్తులో ఉన్న యువకుడు డ్రైవర్ వద్దకు వచ్చి దురుసుగా ప్రవర్తించాడు. బస్సు ఇంతవేగంగా నడుపుతావా అంటూ అక్కడే ఉన్న బండరాయితో బస్సు అద్దం పగలగొట్టాడు. బస్సులో ఉన్న ప్రయాణికులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వారిపైనా దురుసుగా ప్రవర్తించి దుర్భాషలాడాడు. అక్కడకు చేరుకున్న గ్రామస్థులు వారించి యువకుడిని అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేశారు. గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే యువకుడు దాడి చేసినట్లు బస్సు డ్రైవర్, కండక్టర్ కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లిలో శుక్రవారం పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాల య్యాయి. ఇంటి ముందు ఉన్న చిన్నారి లాస్య బాలుడు విక్కీ, వృద్ధురాలు వజ్రవ్వపై పిచ్చికుక్క ఒక్కసారిగా దాడి చేసింది. వెంటనే ముగ్గురిని కుటుంబసభ్యులు మండల కేంద్రంలోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. గ్రామంలో కుక్కల బెడద అధికంగా ఉందని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా కుక్కల నుంచి కాపాడాలని కోరారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

పాలకుర్తి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పుట్నూర్ గ్రామానికి చెందిన పొన్నం రాము(36) మూడేళ్లుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఇటీవల లంగ్ ఇన్‌ఫెక్షన్ కావంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించగా శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ సేవసమితి చైర్‌పర్సన్ మనాలిఠాకూర్ 12 వేల రూపాయలతో అంబులెన్స్ మాట్లాడి స్వగ్రామానికి మృతదేహం తెప్పించే ఏర్పాట్లు చేశారు. రాముకి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

- వివరాలు వెల్లడించిన మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి



మాట్లాడుతున్న మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి

మెట్‌పల్లి టౌన్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): గంజాయి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మెట్‌పల్లి సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పట్ట ణ శివారులోని అర్బన్ హౌజింగ్ కాలనీలో క్రీడా ప్రాంగణం వెనుక గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. ఆయన మాట్లా డుతూ పక్క సమాచారం మేరకు క్రీడా ప్రాంగణం వె నుకల ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించ గా వారిని తనీఖీ చేశారు. వారి వద్ద కవర్లో ఉన్న నిషే ధిత గుట్కాను పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 200 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి అమ్ముతున్న పట్టణానికి చెందిన పోతు అక్షయ్, బండి సాయిరాంలను విచారించగా నిజామాబాద్ రైల్వే స్టేషన్ నుండి గుర్తు తెలియని వ్యక్తి వద్ద కోనుగోలు చేసినట్లు తెలిపారు. కోనుగోలు చేసిన గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి 500 చొప్పున అమ్మేందుకు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుచనున్నట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలో ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి, మల్లాపూర్ పరిధిలో ఎవరు గంజాయి సమాచారం ఇవ్వాలని కోరారు. గంజాయి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మెట్‌పల్లి ఎస్ఐ చిరంజీవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి..

నటుడిగా, రచయితగా, కవిగా, గాయకుడిగా రాణిస్తున్న దామెర శంకర్

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన దామెర శంకర్ విద్యార్థి దశ నుంచే నటుడిగా, కవిగా, రచయితగా, గాయకుడిగా రాణిస్తున్నారు. అప్పట్లో ఒకవైపు సింగరేణిలో కార్మికుడిగా పనిచేస్తూనే, కోల్‌బెల్ట్ ప్రాంతంలోని పలు అంశాలపై టెలీఫిల్మ్‌లు రూపొందించారు. ఎన్నో పౌరాణిక నాటకాల్లో నటించిన దామెర శంకర్ 1960లోనే గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఉద్యోగ విరమణ పొందిన దామెర శంకర్ ఇప్పటికీ 81 ఏళ్ల వయసులో తనకున్న కళను నలుగురికి పంచుతూ కోల్‌బెల్ట్ ప్రాంతంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.





సినీ నటులు రాజేంద్రప్రసాద్, తనికెళ్ల భరణి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న దామెర శంకర్

కళ్యాణ్‌నగర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మార్కండేయ కాలనీ చెందిన దామెర శంకర్ విద్యార్థి దశ నుంచే నటుడిగా, రచయితగా, కవిగా రాణించారు. వృత్తిరీత్యా సింగరేణి కార్మికుడైన శంకర్ నాటక రంగంపై మక్కువతో అనేక నాటికలను ప్రదర్శించడంతో పాటు సినీ పాటలను కూడా రచించారు. 1962లో జనరల్ మజ్దూర్ కార్మికుడిగా సింగరేణిలో చేరిన శంకర్ కోల్‌బెల్ట్‌లో జరిగిన పలు సంఘటనలపై టెలిఫిల్మ్‌లు తీసి ప్రజలను చైతన్యపర్చారు.. సింగరేణి బొగ్గు బావుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లకు కట్టినట్టు నాటకాల రూపంలో ప్రదర్శించారు. నవోదయ మిత్ర కళా మండలిని స్థాపించి 154కు పైగా నాటికలను ప్రదర్శించి 1960లోనే అప్పటి గవర్నర్ భీమ్ సేన్ సచార్ చేతుల మీదుగా ఉత్తమ బహుమతి అందుకు న్నాడు. అలాగే నిర్భయ భారతం, భైరాన్‌పల్లి, సిక్త్ జర్నీ, శ్రీశైలం, గల్లీ గ్యాంగ్, పది రూపాయల నోటు, పోరు తెలంగాణ సినిమాల్లో శంకర్ ప్రత్యేక పాత్రలను పోషించారు.

అప్పట్లో కోల్‌బెల్ట్ ప్రాంతంలోని యువకులు చెడు మార్గంలో ప్రయాణిస్తుండడంతో వారిలో మార్పు తీసుకు రావడానికి వారి తల్లిదండ్రులు పడుతున్న కష్టాలపై టెలిఫిల్మ్‌లు రూపొందించి వాటికి దర్శకత్వం వహించారు. ఇప్పటికీ 81సంవత్సరాల వయసులోనూ దామెర శంకర్ కోల్‌బెల్ట్‌లో పలు టెలిఫిల్మ్‌లు రూపొందిస్తూ, వివిధ కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు.

యువతను చెడు మార్గంలో వెళ్లకుండా చేయడమే లక్ష్యం..: దామెర శంకర్



కోల్‌బెల్ట్ ప్రాంతంలో ఒకప్పుడు ఇక్కడ యువకులు 10 తరగతి అయిపోయిన వెంటనే ఆటో డ్రైవర్లుగా మారేవారు. కానీ ఇప్పుడు పరిస్థితు లు మారాయి. చాలా మంది సాఫ్ట్‌వేర్ ఉద్యో గులుగా మారారు. అప్పుడున్న పరిస్థితులపై అనేక టెలిఫిల్మ్‌లను తీసి యువతను సన్మార్గంలో నడిపించడమే లక్ష్యంగా చేసుకుని నాటికలు, నాటకాలు ప్రదర్శన, సమాజంలో చెడును నిర్మూలించి,మంచి మార్పు తేవడమే లక్ష్యంగా టెలిఫిల్మ్‌లను నిర్మిస్తున్నాను.

రేషన్ బియ్యం పట్టివేత

జగిత్యాలరూరల్, నవంబరు 15, (ఆంధ్రజ్యోతి): జగిత్యాల రూరల్ మండలం లోని శ్రీ ఆంజనేయ రైస్‌మిల్‌లో అక్రమంగా నిల్వ చేసిన 160 క్వింటాళ్ల నూకలు, 10 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకొని సివిల్ సప్లై అధికారులకు అప్పగించినట్లు స్పెషల్ బ్రాంచ్ ఏఎస్సై మధు తెలిపారు. రైస్‌మిల్‌లో పట్టుకున్న రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు డీటీసీ ఎస్ వరప్ర సాద్, ఆర్ఐలు రాజేంద్రప్రసాద్ స్వాధీనం చేసుకొని సివిల్ సప్లై గోదాంకు తరలించారు. ప్రభాకర్ పై 6 ఏ కేసు నమోదు చేసినట్లు డీటీసీఎస్ వరప్రసాద్ తెలిపారు.

మంథనిలో 16 క్వింటాళ్లు..

మంథని: స్థానిక శ్రీపాద కాలనీలోని బోగె సర్వేశ్ ఇంట్లో సివిల్ సప్లై అధికారులతో కలిసి శుక్రవారం తనిఖీలు నిర్వహించగా, 16 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని 40 ప్లాస్టిక్ బ్యాగుల్లో అక్రమంగా నిల్వ ఉన్నట్లు గుర్తించామని ఎస్ఐ రమేష్ తెలిపారు. ఈ బియ్యాన్ని పీడీఎస్ బియ్యం గా అధికారులు గుర్తించారన్నారు. అక్రమ నిల్వపై సర్వేశ్‌ను ప్రశ్నించగా మంథని మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ లబ్ధిదారుల నుంచి, మంథనిలోని రేషన్ డీ లర్ గుండా ధనలక్ష్మి నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి మహారాష్ట్రలో ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు తెలిపారు. రేషన్ డీలర్ గుండా ధనలక్ష్మి తన షాప్ నుంచి 7 క్వింటాళ్ల పీడీఎస్ రైస్‌ను లబ్ధిదారులకు ఇవ్వకుండా తనకు అమ్మినట్లు సర్వేష్ వెల్లడించారన్నారు. సర్వేష్, డీలర్ గుండా ధనలక్ష్మిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- సమగ్ర కుటుంబ సర్వేపై అపోహలు వద్దు - ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు రానీయొద్దు

- బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

సిరిసిల్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 20న రాజన్న సిరిసిల్ల జిల్లాకు రానున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్‌మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణతో కలిసి సీఎం ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రభుత్వ శాఖల అధికారులు పర్యటనను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. సీఎం రాక సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా దర్శనం ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోం దన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపర్చేందుకు ధృడసంకల్పంతో కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేపై ప్రజలు అపోహ పడవద్దని, దేశానికే దిక్సూచిగా తెలంగాణలో సర్వే నిర్వహించనున్నామని అన్నారు. ప్రజలు ఎన్యూమరేటర్లకు సహకరించి వివరాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా సర్వేపై అపోహలు అభ్యంతరాలు లేవనెత్తితే అధికారులు స్పందించి సర్వే ఆవశ్యకతపై వివరించాలన్నారు. వారి అపోహలను తొలగించాలన్నారు. సంక్షేమ పథకాల్లో కోత విధించబోమని స్పష్టం చేశారు.

● ఖాతాల్లో డబ్బులు జమఅయ్యేలా..

జిల్లాలో ధాన్యం విక్రయించేందుకు రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం సేకరించి త్వరగా ఆన్‌లైన్ చేసి డబ్బులు ఖాతాల్లో జమయ్యేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సన్నధాన్యం విక్రయానికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైస్‌మిల్లర్లు సహకరించకపోతే తాత్కాలిక గోదాముల్లో ధాన్యం నిల్వ చేయాలన్నారు. బ్యాంక్ గ్యారంటీ ఇచ్చి ధాన్యం దించుకోవాలని రైస్‌మిల్లర్లకు సూచించారు. వారిపై తమకు కోపం లేదని డిఫాల్ట్ రైస్‌మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు ఇవ్వాలని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరందించే పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కోసం భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వేములవాడ నియోజకవర్గంలో మిడ్ మానేరు నిర్వాసితుల కోసం 10, 600 ఇళ్లు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

సీసీ కెమెరాలను ప్రారంభించిన మంత్రి

జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 46 సీసీ కెమెరాలను శుక్రవారం కలెక్టరేట్ నుంచి వర్చువల్ విధానంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. జిల్లాలో ప్రధాన రహదారులు బోయినపల్లి నుంచి జిల్లెల్ల వరకు, రుద్రంగి నుంచి వేములవాడ వరకు పైలట్ ప్రాజెక్ట్‌గా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు, త్వరలోనే ఎల్లారెడ్డిపేట నుంచి పెద్దమ్మ స్టేజీ వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు, వ్యాపారస్థులు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ వారితో సమానమన్నారు. జిల్లాలో నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలను పోలీస్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేశామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్‌మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, డీఎస్పీ మురళీకృష్ణ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

26న నిర్వహించే దేశ వ్యాప్త నిరసనను విజయంతం చేయాలి - ఐఎఫ్‌టీయూ జాతీయ కార్యదర్శి శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

కోరుట్ల నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలోని నరంద్రమోదీ అవలం బిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి ఈ నెల 26న జిల్లా కేంద్రాలలో నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సినారే కళా భవనంలో రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై ఏకగ్రీవ తీర్మానం చేసి చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ 2020 నవంబరు 26న ఢిల్లీలో మోదీ సర్కార్ ప్రవేశ పెట్టిన మూడు వ్యతిరేక చట్టాలపై ఉద్యమం ప్రారంభం అయిందన్నారు. ఈ ఉద్యమం 384 రోజులు కొన సాగిందని మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చట్టాలను వెనక్కి తీసుకునే విధంగా ఉద్యమం జరిగిందన్నారు. ఈ ఉద్యమం రైతు విజయమన్నారు. 10 సంవత్సరా లుగా మోదీ కార్మిక, రైతుంగ వ్యతిరేక విదానాలు అమలు చేస్తుందని అన్నారు. ప్రదానంగా రైతాంగం పడించిన అన్ని రకాల పంటలకు పార్లమెంట్‌లో కనీస మద్దతు ధరను చట్టబద్దం చేయాలని, దేశంలోని కీలక ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీ కరణ అపాలని , కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌న్ రద్దు చేయ్యాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా అసంఘటిత స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ. 26,000, కనీస పెన్షన్ రూ. 10,000 ప్రకటించాలని కోరుతూ ఎస్‌కేఎం టీయు సంయుక్తంగా ఈ నెల 26న నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనను కార్మికులు కార్మిక సంఘ నాయకులు పాల్గొన్ని విజయవంతం చేయ్యాలని కోరారు. సమావేశంలో మొదట అమరవీరులకు నివాళ్లు అర్పించిన నాయకులు కార్మికులు ఎదుర్కోంటున్న సమస్యలపై చేయ్యవలసిన ఉద్యమాలపై చర్చించి వాటిని ఎకగ్రీవ తీర్మాణం జరిపి చేయ్యవలసిని కార్యక్రమాల వివరాలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమేశ్వర్, దాసు, భూమన్న అరుణ, సహయ కార్యదర్శులు దర్శులు గంట, నాగయ్య, శివాజీ, కోశాధికారి సారంగపాణీ, రాష్ట్ర కమిటి సభ్యులు నరేష్, శ్రీనివాస్, బ్రహ్మానందం, లింగ్య, గౌని నాగేశ్వర రావు, శివ ఆశోక్, శంకర్, వేంకట్, తోడెటి నాగేశ్వర్ రావు, రాజేష్, హరితతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణి ప్రసవం శిశువు మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆరోపణ

హుజూరాబాద్‌రూరల్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి లో గురువారం అర్ధరాత్రి గర్భిణి ప్రసవించింది. శిశువు మృతి చెందడంతో వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువులు శుక్రవరాం ఆస్పతి ఎదుట ఆందోళన చేపట్టారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్‌కు చెందిన కళ్లెం లక్ష్మి ప్రసవం కోసం పట్టణంలోని బుడగ జంగాల కాలనీలో ఉంటున్న తన తల్లి గారింటికి వచ్చింది. పురిటి నొప్పులు రావడంతో గురువారం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. స్కానింగ్ చేయించుకొని రావాలని వైద్యులు సూచించారు. దీంతో జమ్మికుంట పట్టణంలో స్కానింగ్ చేయించుకొని ఆస్పత్రికి వచ్చారు. వైద్యులు అర్ధరాత్రి ఒంటి గంటకు ఆపరేషన్ చేశారు. పుట్టిన శిశువు పరిస్థితి విషమంగా ఉందని, కరీంనగర్ ఆస్పత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. చికిత్స కోసం శిశువును కరీంనగర్‌కు తరలించారు. శిశువు అప్పటికే చనిపోయిందని అక్కడి వైద్యులు తెలిపారు. దీంతో శిశువు మృతికి స్థానిక వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆస్పత్రి ఎదుట కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకొని బంధువులతో మాట్లాడారు. బాధితురాలి తల్లి రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా ఈ ఘటనపై ఆస్పత్రి సూపరిం టెండెంట్ రాజేందర్‌రెడ్డి వివరణ కోరగా గర్భిణి నెలలు దాటిన తరువాత ఆస్పత్రికి వచ్చిందని చెప్పారు. ఆపరేషన్ చేసి శిశువును బయటికి తీశా మని తెలిపారు. శిశువు ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందిగా మారడంతో కరీంనగర్‌కు రిఫర్ చేశామని అన్నారు. ఆస్పత్రికి వెళ్తున్న క్రమంలో మార్గ మధ్యలో శిశువు మృతి చెందిందని తెలిపారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన ప్రైవేట్ బస్సు



ప్రమాదానికి గురైన బస్సు

కరీంనగర్ రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): వనపర్తి జిల్లా పబ్బేరు సమీపంలో ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు పొలాల్లోకి దూసుకెళ్లడంతో కరీంనగర్ మండలం దుర్శేడ్ గ్రామానికి చెందిన పలువురికి గాయాలయ్యాయి. దుర్శేడ్ గ్రామం నుంచి 40 మంది, పెద్దపల్లి జిల్లా నుంచి మరో పది మంది కార్తీక మాసం సందర్భంగా ప్రైవేటు టూరిజం బస్సులో అలంపూర్‌లోని ఆలయానికి శుక్రవారం రాత్రి బయలు దేరారు. శనివారం ఉదయం వేకువజామున బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో బస్సు ప్రమాదవశాత్తు పొలాల్లోకి దూసుకెళ్లిందని గ్రామస్థులు తెలిపారు. ఈ ప్రమాదంలో 15 మందికి గాయాలు కాగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దుర్శేడ్ గ్రామానికి చెందిన గ్రామస్థులు తమ కుటుంబసభ్యుల పరిస్థితిపై ఆరా తీయగా అందరూ క్షేమంగా ఉండటంతో ఊపిరి పీల్చుకున్నారు.

గుడి నిర్మాణంపై వివాదం

- అభ్యంతరం చెప్పిన పక్క స్థలం యజమాని- కాలనీవాసులపై పెట్రోల్ పోసిన వైనం



ఎన్టీపీసీలో రాస్తారోకో చేస్తున్న కృష్ణానగర్ వాసులు

జ్యోతినగర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక కృష్ణానగర్‌లో గుడి నిర్మాణం వివాదానికి దారితీసింది. గుడి కట్టవద్దంటూ పక్క స్థలం యజమాని, మరో వర్గం వారు అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. గుడిని నిర్మిస్తున్న కాలనీవాసులపై పక్క భూమి యజమాని ఇందారం శ్రీనివాస్ పెట్రోల్ పోశాడు. దీంతో కాలనీవాసులు ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తమపై పెట్రోల్ చల్లిన శ్రీనివాస్‌పై హత్యాయత్నం కేసు పెట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఇరు వర్గాలతో పోలీసులు మాట్లాడుతున్న సమయంలో కృష్ణానగర్‌కు చెందిన పలువురు వ్యక్తులు, కొన్ని సంస్థలకు చెందిన నాయకులు పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చారు. శ్రీనివాస్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్డు రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేశారు. రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, ఎన్టీపీసీ పోలీసులు రాస్తారోకో చేస్తున్న వారిని బలవంతంగా పంపించివేశారు. గుడి నిర్మిస్తున్న కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీనివాస్‌పై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. అలాగే మరో వర్గం ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కాలనీవాసులపై కౌంటర్ కేసు నమోదు చేశారు.

● విలువైన భూమి కావడం వల్లే..

గుడి నిర్మిస్తున్న స్థలం పక్కన ఉన్న భూమి విలువైనది కావడమే వివాదానికి కారణమని తెలుస్తున్నది. నిర్మించాలనుకుంటున్న స్థలం పక్కనే ఇందారం శ్రీనివాస్‌కు చెందిన నాలుగు గుంటల స్థలం ఉంది. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం కోటి రూపాయలకు పైగా ధర పలుకుతుందని తెలుస్తున్నది. గుడి నిర్మిస్తే తన స్థలం రేటు పడిపోతుందనే అనుమానంతో సదరు భూయజమాని అభ్యంతరం చెబుతున్నట్లు తెలుస్తోంది.

సమగ్ర కుటుంబ సర్వేకు సిబ్బంది కొరత

- బొమ్మకల్‌లో ఆలస్యంగా ప్రారంభమైన సర్వే
- గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో షురూ



బొమ్మకల్‌లో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీవో జగన్‌మోహన్‌రెడ్డి

కరీంనగర్ రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే సిబ్బంది కొరతతో కరీంనగర్ మండలం బొమ్మకల్‌లో ఇంకా కుటుంబాల నిర్ధారణ సర్వే కూడా పూర్తి కాలేదు. కరీంనగర్ మండలంలో మొత్తం 17 గ్రామపంచాయతీలు ఉండగా ఈనెల 8వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో స్టిక్కర్‌లు వేసి సర్వేను ప్రారంభించగా బొమ్మకల్ గ్రామంలో ఆలస్యమైంది. శుక్రవారం నుంచి గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో సర్వే ప్రక్రియ కొనసాగుతోంది. మొత్తం 35 మంది ఎన్యూమరేటర్లు అవసరం కాగా పూర్తి స్థాయిలో సిబ్బంది లేకపోవడంతో ఉన్న వారిపై అదనపుభారం పడుతోంది. బొమ్మకల్ గ్రామంలో 4,900 కుటుంబాలు ఉన్నట్లు తాజాగా అధికారులు తెలిపారు. అయితే సర్వేలో భాగంగా ఇంటింటికి స్టిక్కర్లు అంటించిన తరువాత కుటుంబాలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. కరీంనగర్ మండలంలో 16 గ్రామాల్లో మొత్తం 10,400 కుటుంబాలు ఉండగా సర్వే చేపట్టిన ఎన్యూ మరేటర్లు శుక్రవారం నాటికి 5300 కుటుంబాల్లో సర్వే పూర్తి చేసినట్లు ఎంపీడీవో సంజీవరావు తెలిపారు. బొమ్మకల్ గ్రామంలో మాత్రం ఇంకా సర్వే పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు. శుక్రవారం మండల పంచాయతీ అధికారి జగదీశ్వర్ గ్రామంలో పర్యటించి సర్వే అంతరాయానికి గల కారణాలను సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టడంతోనే అవగాహన లేక ఇన్నాళ్లు ఇబ్బందులు ఏర్పడగా గ్రామపంచాయతీ సిబ్బందిని సర్వేలో భాగస్వాములను చేయడంతో ఎట్టకేటలకు ప్రారంభమైంది.

చొప్పదండిలో వస్త్ర దుకాణం దగ్ధం

చొప్పదండి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) చొప్పదండి పట్టణంలోని గాలిపెల్లి కనుకయ్య వస్త్ర దుకాణం కాలిపోయింది. కనుకయ్య శుక్రవారం రాత్రి దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. అనంతరం గుర్తు తెలియని వ్యక్తి షట్టర్ ముందు పెట్రోల్ పోసి నిప్పంటించాడు. మంటలు దుకాణంలోకి వ్యాపించాయి. గమనించిన స్థానికులు మంటలను ఆర్పివేశారు. అప్పటికే దుకాణంలోని సామగ్రి కొంత మేర కాలిపోయింది. సుమారు 60 వేల రూపాయల నష్టం జరిగినట్లు కనుకయ్య తెలిపాడు. కాగా వస్త్ర దుకాణానికి వ్యక్తి నిప్పు అంటించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయిన వీడియో స్థానికంగా సమాచార మాధ్యమాల్లో వైరలుగా మారింది.

గడ్డివాము దగ్ధం : రూ.80 వేల ఆస్తి నష్టం

హుజూరాబాద్‌రూరల్, నవంబరు 15: హుజూరాబాద్ మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామంలో వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం గడ్డి వాము దగ్ధమైంది. గ్రామంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో వరి కొయ్యకాళ్లను కాల్చేందుకు నిప్పు పెట్టగా, ప్రమాదవశాత్తు నిప్పు రవ్వలు వ్యవసాయ క్షేత్రానికి పక్కనే నిల్వ ఉన్న గడ్డివాములపై పడటంతో అవి దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో రూ.80 వేల ఆస్తి నష్టం జరిగింది. ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు.



సదిశ వలంటీర్లు

సమాజ సేవలో సదిశ

- పేద విద్యార్థులకు ఉచితంగా ఇంటర్ విద్య
- యువ ఇంజనీర్ ఆదర్శం
- గూగుల్ సంస్థ ఉద్యోగుల సహాయం
- మూడు రాష్ట్రాలకు విస్తరణ

పేద విద్యార్థులు ఇంటర్ విద్యకు దూరం కాకూడదని ఓ యువ ఇంజనీర్ సంకల్పించాడు. సదిశ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ప్రతిభ గల విద్యార్థులకు ఉచితంగా ఇంటర్ విద్యను అందిస్తూ అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నాడు గోవర్ధన్‌రెడ్డి. గూగుల్ సంస్థలో పనిచేస్తూ ఉద్యోగుల సహకారంతో మన రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రకు కూడా తన సేవలను విస్తరించాడు. ఇప్పటి వరకు 232 మంది విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించాడు. సంస్థలో 289 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా పని చేస్తున్నారు.

చొప్పదండి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): చొప్పదండి మండలం రెవెళ్లి గ్రామానికి చెందిన ముచర్ల గోవర్ధన్‌రెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. తాను చిన్నప్పుడు చదివిన ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు ఫీజు చెల్లించే స్తోమత లేక ఇంటర్ విద్యకు దూరం అయ్యే పరిస్థితులను చూసి చలించి పోయాడు. 2013లో తాను చదువుకున్న పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశాడు. 2016లో సదిశ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నాడు. పలువురు యువకుల సహకారంతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇంటర్ విద్యను, హాస్టల్ వసతిని కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు గోవర్ధన్‌రెడ్డి. సదిశ వేదికగా అనేక మంది యువత సమాజ సేవకు పాటు పడుతున్న సందర్భంగా ప్రత్యేక కథనం...

ఇద్దరితో మొదలైన ప్రస్థానం

గోవర్ధన్‌రెడ్డి ఇద్దరు వలంటీర్లతో సేవలను ప్రారంభించారు. 2016లో సదిశను స్థాపించిన తరువాత అనేక మంది యువత ఆయనతో చేతులు కలిపారు. సదిశ సంస్థ ప్రతి సంవత్సరం ఆరు కేంద్రాల్లో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుంది. రాష్ట్రంలోని కరీంనగర్, వరంగల్, సూర్యాపేట, ఖమ్మంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, మహారాష్ట్రలోని నాందేడ్ కేంద్రంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు ఉచిత విద్య ను అందజేస్తుంది. ప్రస్తుతం 289 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా పని చేస్తున్నారు. పరీక్ష నిర్వహణతో పాటు విద్యార్థుల ఎంపిక బాధ్యతను వలంటీర్లు చూసుకుంటారు. కరీంనగర్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలకు లక్షలాది రూపాయలను చెల్లించి ప్రతి ఏటా విద్యార్థులను చేర్పిస్తున్నారు. ఈనెల 10న మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌ను సదిశ నిర్వహించగా మొత్తం 4,169 మంది విద్యార్థులు హాజరయ్యారు. 67మంది విద్యార్థులకు ఉచితంగా ఇంటర్ విద్యను హాస్టల్ వసతిని కల్పించాలని సంస్థ నిర్ణయించింది.

ప్రతి ఏటా లక్షల రూపాయల ఆర్థిక సహాయం

టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బడ్జెట్‌కు అనుగుణంగా ఎంపిక చేసి కార్పొరేట్ కళాశాలల్లో రెండేళ్ల పాటు ఉచితంగా హాస్టల్ వసతితో ఇంటర్ విద్యను అందిస్తారు. ఒక్కో విద్యార్థిపై లక్షకు పైగా ఖర్చు పెడుతుండగా ఆర్థిక వ్యవహారాలన్నీ గోవర్ధన్‌రెడ్డి చూసుకుంటారు. ప్రస్తుతం గూగుల్ సంస్థలో ఉద్యోగం చేస్తున్న గోవర్ధన్ రెడ్డి తాను సంపాదించిన వేతనంలో ఇరవై శాతం డబ్బులు విద్యార్థుల కోసం ఖర్చు చేస్తున్నారు. తన తోటి ఉద్యోగులు కూడా సహాయం చేస్తుండగా ప్రతి ఏటా లక్షలాది రూపాయలను సేకరించి గోవర్ధన్ విద్యార్థులకు వెచ్చిస్తున్నా రు. ఇద్దరితో మొదలైన విద్యార్థుల సంఖ్య గత ఏడాది 57 మందిని కళాశాలలో చేర్పించారు. గూగుల్ ఉద్యోగులు గత ఏడాది 35 వేల డాలర్ల సహాయాన్ని అందించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

ముచర్ల గోవర్ధన్‌రెడ్డి, సదిశ సంస్థ వ్యవస్థాపకుడు



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సంస్థ ద్వారా సహాయం చేస్తున్నాం. అనేక ఇబ్బందులు ఎదురవుతున్నా ముందుకు సాగుతున్నాం. వలంటీర్లు స్వచ్ఛంద సేవ చేస్తుండగా సహోద్యోగులు విద్యార్థుల చదువు కోసం సహాయం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెంచుతున్నాం.





విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తున్న వలంటీర్లు, సదిశ విద్యార్థులు

వాలీబాల్‌లో ఎలగందల్ విద్యార్థిని ప్రతిభ



నక్షత్రను అభినందిస్తున్న హెచ్‌ఎం ఆనందం

భగత్‌నగర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కొత్తపల్లి మండలం ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని డి.నక్షత్ర ఎంపికయ్యారు. ఈనెల 16 నుంచి 18 వరకు మెదక్ జిల్లా చేగుంటలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో 14 సంవత్సరాల విభాగంలో ఆమె పాల్గొంటుంది. ఈనెల 6న జగిత్యాల జిల్లా కొడిమ్యాలలో జరిగిన ఉమ్మడి జిల్లా పోటీల్లో పోటీల్లో అత్యంత ప్రతిభ చాటి జిల్లా జట్టుకు ఎంపికైంది. ఈ సందర్భంగా నక్షత్రను ప్రధానోపాధ్యాయుడు తుమ్మ ఆనందం, వ్యాయామ ఉపాధ్యాయుడు గిన్నె లక్ష్మణ్, ప్రజా ప్రతినిధులు ఎల్దండి ప్రకాశ్, నిమ్మల అంజయ్య, వంశీ అభినందించారు.

తెలంగాణ పవర్ ఇంజనీర్స్ కార్యవర్గం



అంజయ్య



రఘు



రాజు

గణేశ్‌నగర్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ శాఖలో శుక్రవారం నిర్వహించిన పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్రాంచ్ సెక్రెటరీగా నాయిని అంజ య్య, ట్రెజరర్‌గా జి.రఘు, రాష్ట్ర ట్రాన్స్‌కో వైస్ ప్రెసిడెంట్‌గా ఎం.రమేష్, కంపెనీ ఆర్గ నైజింగ్ సెక్రెటరీగా కె.రాజు ఎన్నికయ్యారు. కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా స్వామి, పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా ప్రభాకర్, జగిత్యాల జిల్లా కార్యదర్శిగా ప్రసాద్, జాయింట్ సెక్రెటరీగా శశికాంత్, ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీగా షరీఫ్, ప్రదీప్, అనిల్,ఆడిట్ కమిటీ మెంబర్గా గట్టయ్య, అదనపు కార్యదర్శిగా సంతోష్, రమాకాంత్, పూర్ణచందర్లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో ఐదు వేల మంది ఇంజనీర్లు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఆర్‌ఎంకు స్పందన

భగత్‌నగర్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ ఆర్‌ఎం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఎస్ సుచరిత డయల్ యువర్ ఆర్‌ఎం కార్యక్రామనికి వచ్చిన కాల్స్‌కు సమాధానాలు ఇచ్చారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని 34 మంది ప్రయాణికులు ఫోన్లు చేయగా వారి అర్జీలను పరిశీలించి సంబంధిత డిపో మేనేజర్లకు ఆదేశాలు జారీ చేస్తామని ఆర్‌ఎం తెలిపారు.

గంజాయి రవాణా, అమ్మకాలపై పోలీసుల దృష్టి

గోదావరిఖనిలో తనిఖీలు

కోల్‌సిటీ, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): గోదావరిఖనిలో గంజాయి రవాణా, అమ్మకాలపై వన్‌టౌన్ పోలీసులు దృష్టి పెట్టారు. శుక్రవారం రాత్రి సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో ఆకస్మిక తనిఖీలు జరిపారు. శివారు కాలనీల్లోని కిరాణాషాపులు, పాన్‌షాపులు, అనుమానం ఉన్న వ్యక్తుల ఇళ్లలో తనిఖీలు జరిపారు. నిర్మానుష్య ప్రాంతాల్లో గంజాయి సేవిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారనే సమాచారంతో ఖాళీ ప్లాట్లు, చెట్లు ఉన్న ప్రాంతాల్లో సైతం తనిఖీలు జరిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు రమేష్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

- ధర్మారం, (ఆంధ్రజ్యోతి): కిరాణా దుకాణాల్లో గంజాయి చాక్లెట్స్ విక్రయిస్తున్నారన్న సమాచారంతో ఎస్ఐ శీలం లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు.
- జూలపల్లి, (ఆంధజ్యోతి) మండల కేంద్రంలోని పలు పాన్‌షాపుల్లో శుక్రవారం జూలపల్లి ఇన్‌చార్జి ఎస్సై నరేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గంజాయి, మాదక ద్రవ్యాల నిల్వలపై విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు పాల్గొన్నారు.

మైనర్లకు మద్యం అమ్మిన వైన్‌షాప్ పై ఫిర్యాదు

మంథని, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్‌ఆర్ వైన్‌సు షాపులో నిబంధనలకు విరుద్ధంగా మైనర్ల మద్యం అమ్మినందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేసినట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేన క్రాంతికుమార్ శుక్రవారం తెలిపారు. మైనర్లకు మద్యం అమ్మిన, వారు సిట్టింగ్ రూంలో మద్యం సేవించిన ఫోటోలు, వీడియోలను అందజేశామన్నారు. నిబంధనలు ఉల్లంఘించి మైనర్లకు మద్యం అమ్మిన షాపు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఆలయాల్లో కార్తీక శోభ



వేములవాడలో ఆలయ ఆవరణలో భక్తుల రద్దీ



గోదావరి హారతిలో పాల్గొన్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురిలో కార్తీక పౌర్ణమి ఉత్సవాలు

ధర్మపురి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో కార్తీక పౌర్ణమి ఉత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పంచ పర్వదినాల్లో ఆఖరి రోజున పౌర్ణమి పురస్కరించుకుని సూర్యోదయం ముందు నుంచే క్షేత్ర నలు మూలల నుంచి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. గోదావరిలో స్నానాలు ఆచరించి కార్తీక దీపాలు వెలిగించారు. స్వామి వారలను దర్శించుకున్నారు. సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సిబ్బంది భక్తులకు తగుసేవలు అందించారు.

కార్తీక మాసం పురస్కరించుకుని దేవాలయం ఆవరణలో గల ఉసిరిక చెట్టు మహిళలు వత్తులు, కార్తీక దీపాలు వెలిగించారు. యాత్రికుల సౌకర్యార్థం ఆర్టీసీ కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల, కోరుట్ల డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడిపించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ రాంనర్సింహారెడ్డి నేతృత్వంలో ఎస్ఐలు గంగుల మహేష్, శ్రీధర్‌రెడ్డి, సతీష్, కుమారస్వామి, సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.

వైభవంగా పంచ సహస్ర దీపాలంకరణ

ధర్మపురి బ్రహ్మపుష్కరిణి (కోనేరు)లో పంచ సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. బ్రహ్మపుష్కరిణి మధ్య గల భోగ మండపంలో గల ప్రత్యేక వేదిక పైన నరసింహస్వామి, లక్ష్మీదేవి చిత్ర పటాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి దీపాలంకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోనేరులోని ఉత్తర ద్వారం నుంచి వేదిక వరకు, నలుమూలల మెట్ల పైన ఐదు వేల దీపాలను భక్తులు వెలిగించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి పత్యమ్మ, డీసీఎం ఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, జగిత్యాల అడిషనల్ ఎస్పీ భీంరావు, డీఎస్పీ రఘుచందర్, ఏఎంసీ చైర్‌పర్సన్ లావణ్య పాల్గొన్నారు.

వేములవాడ రాజన్న ఆలయంలో

వేములవాడ కల్చరల్,(ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజ రాజేశ్వరస్వామి ఆలయం కార్తీక శోభ సంతరించుకుంది. శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. ఆలయ అధికారులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజన్న ఆలయ ముందు భాగంలో భక్తులు కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి ప్రదోషకాల పూజ అనంతరం రాత్రి 7.30 గంటలకు జ్వాల తోరణం చేపట్టారు. రాత్రి నిశిపూజ, అనంతరం రాజరాజేశ్వర స్వామికి మహాపూజ జరిపించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

వైభవంగా సామూహిక కార్తీక దీపోత్సవం

వేములవాడ రాజరాజేశ్వరస్వామి క్షేత్రంలో సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా శుక్రవారం భక్తులు కార్తీ దీపాలను వెలిగించారు. రాజన్న ఆలయంలోని కళాభవన్‌లో ఏర్పాటు చేసిన సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాన్ని ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ ప్రారంభించారు.

దుబ్బరాజన్న శైవ క్షేత్రానికి కార్తీక శోభ


సారంగాపూర్,(ఆంధ్రజ్యోతి):మండలంలోని దుబ్బ రాజన్న ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, కార్తీక దీపాలు వెలిగించారు.

కోటిలింగాలకు పోటెత్తిన భక్తులు

వెల్గటూర్, (ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం కోటిలింగాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు కార్తీక దీపాలు వెలిగించి గోదావరిలో వదిలారు. అనంతరం శ్రీ పార్వతీ కోటేశ్వర స్వా మిని దర్శించుకున్నారు. అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు నాగరాజు శర్మ, సంజీవ్ శర్మ పూజలు జరిపించారు. ఆలయ ఈవో కాంతారెడ్డి భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేశారు. రద్దీకి తగినట్లు ఏర్పాట్లు చేయ లేదని, మహిళలు బట్టలు మార్చుకోవడానికి ఇబ్బంది పడ్డార ని కొందరు భక్తులు వాపోయారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామికి డోలోత్సవం

కోరుట్ల రూరల్, (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేంకటేశ్వర స్వామి బ్రహోత్సవాల్లో భాగంగా కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని దేవాలయంలో స్వామి వారి డోలోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో పురోహితులు ప్రత్యేక పూజలను జరిపారు. ప్రత్యేక వేదికపై సా మూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించగా అధిక సంఖ్యలో దంపతులు వ్రతాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక పూజలో పాల్గొన్నాడు. ఈ కార్యక్రమంలో యజ్ఞకులు చక్రపాణి మాధవాచార్యులు, అలయ అర్చకులు వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, ఈ వో విక్రం ఆలయ చైర్మన్ కట్కం రాజేష్, గ్రామస్థులు బర్కం గంగాలక్ష్మి - నర్సయ్య, గంద్ర గోపాల్‌రావు, ద్యాగ రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, పోతుగంటి రాజేశం గౌడ్, పిట్టల రమేష్, నూతుపల్లి మధు పాల్గొన్నారు.



కోటిలింగాలలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



కోరుట్లలో సామూహిక సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్న దంపతులు



దుబ్బ రాజన్న ఆలయంలో భక్తుల పూజలు







ధర్మపురిలో భక్తుల పుణ్యస్నానాలు, వేములవాడలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

న్యూస్ బాక్స్

జిల్లా ఐఎంఏ మహిళా అధ్యక్షురాలిగా డాక్టర్ లీలాశిరీష



సిరిసిల్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలిగా సిరిసిల్లకు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ లీలాశిరీష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం రాత్రి సిరిసిల్లలోని ఐఎంఏ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కిషన్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా లీలాశిరీష తోటి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

నాలుగు ఉద్యోగాలు సాధించిన సౌజన్య



గంభీరావుపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటకు చెందిన బంటు సౌజన్య నాలుగు ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలిచింది. మల్లారెడ్డిపేటలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి, బాసర ట్రిపుల్ ఐటీలో బీటెక్ పూర్తి చేసింది. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న సమయంలో 2019లో మొదటిసారి పంచాయతీ రాజ్ సెక్రెటరీగా, అనంతరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించింది. 2023లో జ్యుడీషియల్ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికై సిరిసిల్ల కోర్టులో విధులు నిర్వహిస్తోంది. తాజాగా ప్రకటించిన గ్రూపు-4 ఫలితాల్లో విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికైంది.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు

తంగళ్లపల్లి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి సందర్భంగా తంగళ్లపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. అంతకుముందు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

వైభవంగా 'కార్తీక పౌర్ణమి'

- కిటకిటలాడిన ఆలయాలు
- దీపాలు వెలిగించిన మహిళలు



ఇల్లంతకుంటలో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహిస్తున్న దంపతులు

సిరిసిల్ల రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : కార్తీక పౌర్ణమి సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని పలు ఆలయాల్లో శుక్రవారం ప్రజలు ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శివనగర్ శివాలయంతోపాటు ఇతర ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఆలయాలలో ఉదయం నుండే భక్తులతో కిటకిటలాడాయి. శివనగర్ శివాలయంలో మహిళలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వెనకాల ఉన్న పుట్టలో పాలు పోశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయంతోపాటు సాయినగర్‌లోని సాయిబాబా దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు.

ఇల్లంతకుంట: ఇల్లంతకుంట మండలంలోని పలు దేవాలయాల్లో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు పురోహితులు నాగరాజుశర్మ పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలోని శివకేశవుల ఆలయంతోపాటు, గూడెం, చిప్పలపెల్లి, నామాపూర్, పోతుగల్, చీకోడ్ తదితర గ్రామాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో దీపాల కాంతులతో వెలుగులు నింపారు. శివకేశవుల ఆలయంలో దీపోత్సవాన్ని నిర్వహించారు. ఆలయాలు దీపాల కాంతులతో ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. ఆలయ కమిటీ ఛైర్మన్ దేవయ్య పాల్గొన్నారు.

బోయినపల్లి : బోయినపల్లి మండలం దత్తాత్రేయ స్వామి ఆలయంతోపాటు విలాసాగర్ త్రిలింగ సంగమేశ్వరస్వామి ఆలయంలో వేడుకలు నిర్వహించారు.

రుద్రంగి: రుద్రంగి మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహస్వామి, హనుమాన్, శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి, శంబులింగేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు కార్తీక దీపాలను వెలిగించారు.

స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలి

5వ పేజీ తరువాయి

తెలిపి వారి ఆకాంక్షను ప్రభుత్వం దృష్టికి తెచ్చే విధంగా అనుమతిస్తున్నాం. దాన్ని అవకాశంగా తీసుకొని అధికారులపై దాడులు చేస్తే ఊరుకోబోం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి అర్హులా? అనిపిస్తోందన్నారు. అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, కలెక్టర్‌పై దాడి చేయడం తప్పే అరెస్ట్ చేయడం ఏమిటని మాట్లాడుతున్నారని అన్నారు. కలెక్టర్‌పై దాడి చేస్తే అరెస్టు చేయకుండా ఏం చేయాలో ప్రభుత్వానికి సూచన చేయాలన్నారు. కొడంగల్‌లో పరిశ్రమ పెట్టడం ఇష్టం లేకపోతే నిరసన తెలపవచ్చని, ఇందిరా పార్కు వద్ద ధర్నా, ర్యాలీ, నిరాహారదీక్షలు చేయవచ్చని అన్నారు. అధికారులపై దాడులు చేస్తే మాత్రం చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. స్వేచ్ఛగా నిరసనలు తెలపాలని పోలీసులు సూచనలు చేస్తే దాడులు చేస్తారా? అని ప్రశ్నించారు. మల్లన్నసాగర్, మిడ్‌మానేరు బాధితులను గతంలో ఎన్ని ఇబ్బందులు పెట్టారో తెలుసని, లాఠిచార్జీ చేసినా ఎదురుదాడి చేయలేదని అన్నారు. 30 సంవత్సరాలుగా ఎన్ఎస్‌యూఐ కార్యకర్తగా ఉన్నానని, ఇప్పుడు మంత్రిగా ఉన్నాననితోటి కాంగ్రెస్ కార్యకర్తగా కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు అందుబాటులో ఉంటానని అన్నారు.

నేత కార్మికులకు అండగా ఉంటాం

సిరిసిల్ల నేత కార్మికులు ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దని అండగా ఉండే బాధ్యత తమ ప్రభుత్వానిదని మంత్రి పొన్నం అన్నారు. సమస్యలు ఉంటే పోరాడాలని, ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు. సిరిసిల్ల నేత కార్మికులకు ఆర్థికంగా దారి చూపే విధంగా సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. బతుకమ్మ చీరల స్థానంలో పొదుపు సంఘాల మహిళలకు ఇచ్చే చీరల ఆర్డర్లు త్వరలోనే అందిస్తామన్నారు. సిరిసిల్లలో ఆత్మస్థైర్య ర్యాలీని నిర్వహిస్తామని, సమస్యలు తెలుసుకోవడానికి ఒకరోజు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తామని అన్నారు. పదేళ్ల సంక్షేమం అందిస్తే ఇంత త్వరగా ఇలాంటి పరిస్థితి ఎందుకు వస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 20న జిల్లాకు రానున్న క్రమంలో అనేక కార్యక్రమాలు ముందుకు వస్తాయని భరోసా ఇచ్చారు. ప్రతీది రాజకీయం చేయవద్దన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ పోరాటం చేసిందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సెల్ పదవులు భర్తీ చేయడం జరిగిందని అన్నారు. 30 ఏళ్లుగా నేతన్న కలగా ఉన్న యారన్ డిపో ఎందుకు తీసుకరాలేదని ప్రశ్నించారు. వేములవాడ చేనేత క్లస్టర్‌లో యారన్ డిపో ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన బతుకమ్మ చీరలకు సంబంధించి రూ.203 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. మిగతా రూ.40 కోట్లు కూడా ఇప్పిస్తామన్నారు. అంతకుముందు కేంద్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నాగుల సత్యనారాయణ ప్రమాణ స్వీకారోత్సవం పొన్నం ప్రభాకర్‌తో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు, వివిధ వర్గాల ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథలయ సంస్థ ఛైర్మన్ డాక్టర్ రియాజ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాంధీబాబు, గడ్డం నర్సయ్య, సంగీతం శ్రీనివాస్, అకునూరి బాలరాజు, కూస రవీందర్, నాగం కుమార్, గోలి వెంకటరమణ, రుక్మిణి, అడెపు చంద్రకళ, కామిని వనిత, సూర దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులకు కసరత్తు

5వ పేజీ తరువాయి

పూడికతీత, భూ అభివృద్ధి పనులు, భూగర్భ జలాలు పెంచే దిశగా ఇంకుడుగుంతల నిర్మాణం, గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ కేంద్ర భవనాలు, నర్సరీలు పశువుల పాకల నిర్మాణాలు వంటి పనులను గుర్తిస్తున్నారు.

జిల్లాలో 19.04 లక్షల పనిదినాలు పూర్తి

జిల్లాలో 98 వేల జాబ్ కార్డులు ఉండగా 2 లక్షల 677 మంది కూలీలు ఉన్నారు. వీరిలో 99,203 మంది పురుషులు, 1,01,474 మంది మహిళలు ఉన్నారు. ఉపాధిహామీ ద్వారా నిత్యం 1,01,764 మంది ఉపాధి పొందుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 27,55,773 పనిదినాలు కల్పించే లక్ష్యంగా యాక్షన్ ప్లాన్ రూపొందించగా ఇప్పటివరకు 19 లక్షల 4856 పనిదినాలు కల్పించారు. దీని ద్వారా రూ.43.61 కోట్ల వేతనం కూలీలకు అందించారు. జిల్లాలో బోయినపల్లి మండలంలో 1,12,286 పనిదినాలు కల్పించగా చందుర్తిలో 1,45,114 పనిదినాలు, ఇల్లంతకుంటలో 1,99,358 పనిదినాలు, గంభీరావుపేటలో 2,15,765 పనిదినాలు, కోనరావుపేటలో 2,10,856 పనిదినాలు, ముస్తాబాద్‌లో 1,78,389 పనిదినాలు, రుద్రంగిలో 68,372 పనిదినాలు, తంగళ్లపల్లిలో 2,44,210 పనిదినాలు, వీర్నపల్లిలో 1,67,319 పనిదినాలు, వేములవాడలో 29,831 పనిదినాలు, వేములవాడ రూరల్‌లో 90,495 పనిదినాలు, ఎల్లారెడ్డిపేటలో 2,42,861 పనిదినాలు కల్పించారు. ఇప్పటివరకు మేటీరియల్ బడ్జెట్‌లో రూ.45.33 కోట్లు ఖర్చు చేశారు.

ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

సిరిసిల్ల టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసిన ఘనత ఉందని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా భూములను పంపిణీ చేసిన దాఖలాలు లేవని కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లగిచర్లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్యాయం చేస్తున్నాడంటూ కొందరు నిన్న ఇదే ప్రెస్‌క్లబ్ మాట్లాడిన దానిలో వాస్తవం లేదన్నారు. దళిత, గిరిజనులకు భూములు పంచిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని, దళిత, గిరిజనల భూములు గుంజుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దేనని విమర్శించారు. గిరిజన సంఘాల పేరు చెప్పుకొని తిరుగుతున్న ఆ నాయకుల గురించి అందరికీ తెలుసన్నారు. గిరిజన సామాజిక వర్గానికి చెందిన కలెక్టర్‌పై దాడి జరిగితే ఖండించకపోవడం బాధాకరమన్నారు. ఏ ప్రభుత్వం ఉన్నా గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా గిరిజన సంఘాలు కృషి చేయాలన్నారు. లగిచర్లలో కలెక్టర్‌పై జరిగిన దాడిలో గిరిజనులు ఎవరూ లేరని, బీఆర్ఎస్ గూండాలతో దాడి చేయించారని ఆరోపించారు. లగిచర్లలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ఎస్టీ సెల్ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు బానోతు రాజునాయక్, కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు గుగులోతు హరిలాల్‌నాయక్, భూక్య జగన్‌లాల్‌నాయక్, రాములు నాయక్, భాస్కర్, జగన్, నవీన్, మునిసింగ్ రాథోడ్, లచ్చిరాం, మదన్‌మోహన్, చంద్రార్, శ్రీనివాస్, సురేష్, శ్రీను, రవి పాల్గొన్నారు.

మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రతాప రామకృష్ణ ప్రచారం



ఎన్నికల ప్రచార సభలో ప్రతాప రామకృష్ణ

వేములవాడ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. విదర్భ ప్రాంతంలోని బల్లార్‌పూర్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మహారాష్ట్ర అటవీ శాఖ మంత్రి సుధీర్ మునగంటి వార్‌కు మద్దతుగా శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తెలుగువారు అత్యధికంగా ఉన్న బల్లార్‌పూర్ నియోజకవర్గంలో శుక్రవారం బల్లార్ పూర్ తెలుగు సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని సుధీర్ మునగంటివార్‌ను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన చక్రధర్‌రెడ్డి



మహేశ్‌కుమార్‌తో చక్రధర్‌రెడ్డి

ముస్తాబాద్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్‌ను పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్‌రెడ్డి శుక్రవారం కలిశారు. హైదరాబాద్‌లోని మహేశ్‌గౌడ్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక పరిస్థితులను వివరించారు.

అనారోగ్యంతో మాజీ కౌన్సిలర్ దేవదాస్ మృతి

సిరిసిల్ల టౌన్ నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రాపెల్లి దేవదాస్ (74) అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన దేవదాస్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా, కౌన్సిలర్‌గా ప్రజలకు సేవలందించారు. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన దేవదాస్ ఇటీవల తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. కొన్ని నెలలుగా అనారోగ్యం బారిన పడిన దేవదాస్ మంచానికి పరిమితమయ్యారు. దేవదాస్ మృతికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు.

సీపీఎం సిరిసిల్ల పట్టణ కమిటీ

సిరిసిల్ల రూరల్, నవంబరు 15(ఆంధ్ర జ్యోతి) : సిరిసిల్ల పట్టణ సీపీఎం కమిటీ సభ్యులను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు ప్రకటించారు. సిరిసిల్లలో జరిగిన సీపీఎం పట్టణ కమిటీ మహా సభల్లో 11 మంది సభ్యులతో పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా అన్నల్‌దాస్ గణేష్, కమిటీ సభ్యులుగా శ్రీరాంసదానందం, సూరం పద్మ, సిరిమల్లె సత్యం, నక్క దేవదాస్, గుండు రమేష్, ఉడుత రవి, ఒగ్గు గణేష్, జిందం కమలాకర్, బెజుగం సురేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ, ఎగమంటి ఎల్లారెడ్డి, మల్లారపు అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ధర్మపురిలో వైభవంగా గోదావరి హారతి

ధర్మపురి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం పురస్కరించుకుని ధర్మపురి వద్ద గోదావరి హారతి 14వ రోజు శుక్రవారం సా యంత్రం ఘనంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు, మహిళలు గోదావరి నది వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవిం చాలని, దేశం సుభిక్షంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. రాత్రి వరకు నదీమాతకు హారతి ఇచ్చి కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మ పురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, డీసీఎంఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీని యర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

పిచ్చి కుక్క స్వైర విహారం.. 14 మందికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి రథోత్సవంలో శుక్రవారం రాత్రి పిచ్చి కుక్క స్వైర విహారం చేసింది. మండల కేంద్రంతోపాటు నారాయణపూర్, బండలింగంపల్లి, గొల్లపల్లి, సింగారం గ్రామాలకు చెందిన 14 మంది భక్తులపై దాడికి దిగింది. మణెమ్మ, మంగవ్వ, బూదవ్వ, రెహమాన్, మానస, తేజ, అశోక్, దేవేందర్, బాలకిషన్‌తోపాటు మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. రథోత్సవ వేడుకలను తిలకించేందుకు వచ్చిన భక్తులపై ఒక్కసారిగా దాడి చేసి గాయపర్చింది. బాధితులను సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అయ్యప్పస్వామి ఆలయంలో ధ్వజారోహణ



ఆలయంలో ధ్వజారోహణ పూజలు

సిరిసిల్ల రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల పట్టణంలోని హరిహరిపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ రాచ విద్యాసాగర్‌గురుస్వామి నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయంలోని ధ్వజస్తంభానికి జెండాను కట్టి ఎగురవేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు ఉచిత భోజనాన్ని ప్రారంభించారు. కార్తీక పౌర్ణమి నుంచి జనవరి 13వరకు అయ్యప్ప స్వాములకు ఉచిత భోజనాన్ని అందిస్తామని గురుస్వామి తెలిపారు. దాతలు ముందుకు రావాలని కోరారు. ఆలయ ధర్మకర్తలు కూన సురేష్, దుబ్బ విశ్వనాథం, మడుపు లింగారెడ్డి, కల్లూరిరాజు, ఎర్రం శంకర్, బోప్ప దేవయ్య, కొండి నారాయణ, అన్నల్‌దాస్ అనిల్‌కుమార్, గడ్డం నాగరాజు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయ శక్తి



సభ్యత్వ నమోదు చేస్తున్న నాయకులు

తంగళ్లపల్లి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): దేశంలో ప్రజలకు ప్రత్యామ్నాయ శక్తి కమ్యూనిస్టులే అని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అభిప్రాయపడ్డారు. శుక్రవారం తంగళ్లపల్లి మండలం మండపల్లి గ్రామంలో సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గుంటి వేణు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది రైతులను సమీకరించి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని కమ్యూనిస్టు పార్టీలే నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాలను ఓట్ల ద్వారా కొనుగోలు చేసి వ్యాపార ధోరణి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కనిపిస్తుందని విమర్శించారు. దీంతో నిరుపేదలైన ప్రజలు, కార్మిక వర్గం, రైతాంగం పెట్టుబడిదారుల దోపిడీకి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీరోచిత పోరాటాల చరిత్రను నెమరు వేసుకుంటూ డిసెంబర్ 26న వంద సంవత్సరాల శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడానికి పట్టణ, గ్రామీణ కార్మిక వర్గాలు, రైతాంగ, వ్యవసాయ, శ్రమ దోపిడీ గురవుతున్న అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సోమ నాగరాజు, నాయకులు సురేందర్, వెంకట్ రెడ్డి, తిరుపతి, బాలరాజు, మల్లేశం, చంద్రం, నరేష్, బాల మల్లేష్, రాజయ్య, బాలరాజు, శేఖర్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

వేములవాడ కల్చరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి వేములవాడ పర్యటన నేపథ్యంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం రాత్రి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి వేములవాడ చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పోలీసులు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అంతకుముందు మంత్రికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్‌మహాజన్ స్వాగతం పలికారు. సీఎం సందర్శించే ఛైర్మన్ గెస్ట్‌హౌస్, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ ప్రాంతాలను పరిశీలించారు. సీఎం పర్యటించే ఎన్టీఆర్ అతిథి గృహంలో చేపట్టాల్సిన అంశాలపై పలు సూచనలు చేశారు. సీఎం పర్యటనలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సమయం తక్కువ ఉన్నందున త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆలయంలో సూచన బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రాజన్న ఆలయ ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా స్థానిక భక్తులతో కరచాలనం చేశారు. ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, పోలీస్‌లుకు పలు సూచనలు చేశారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల కలెక్టరేట్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : గిరిజనులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా 150వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా అని కొనియాడారు. దేశంలోని 63వేల 843 గిరిజన గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రానున్న ఐదేళ్లలో రూ.79, 156 కోట్లతో కనీస వసతులు కల్పించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు.

విద్యార్థులకు అభినందనలు

ఖేలో ఇండియాలో జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీల్లో గిరిజన విద్యార్థిని మాలావత్ సౌందరయ్య స్వర్ణం సాధించడంతో కలెక్టర్ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యా ర్థులను అధికారులు అభినందించారు. డీటీడబ్ల్యూ వో జనార్దన్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న రాష్ట్ర అధికార ప్రతినిధి సుభాష్

ముస్తాబాద్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పార్టీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుభాష్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం మండల అధ్యక్షుడు మెర్గు అంజాగౌడ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి బీజేపీ సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదుపై సమావేశం నిర్వహించారు. బీజేపీ ఎన్నికల అధికారి గూడూరి భాస్కర్, మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు, బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సంటి మహేష్, నాయకులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మారుమూల గ్రామాల్లో బీజేపీని బలోపేతం చేయాలని సంస్థాగత ఎన్నికల మండల ఇన్‌చార్జి పర్శరాములు అన్నారు. మండలంలోని రంగంపేటలో పార్టీ సభ్యత్వ నమోదు శుక్రవారం నిర్వహించారు. యువమోర్చా జాతీయ కోఆర్డినేటర్ అనూష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి, ఎస్టీ మోర్చా జిల్లా కార్యదర్శి రమేష్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు ప్రకాష్ పాల్గొన్నారు.

రాజన్న ఆలయ ఆదాయాన్ని భక్తుల సౌకర్యార్థం వినియోగించాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

వేములవాడ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానానికి హుండీ ద్వారా, ఇతర అర్జిత సేవల ద్వారా సమకూరుతున్న ప్రతీ పైసాను భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి మాత్రమే వినియోగించాలని భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ డిమాండ్ చేశారు. తెలంగాణలో అతిపెద్ద పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. గత దశాబ్ద కాలానికి పైగా రాజన్న ఆలయానికి పూర్తిస్థాయి ట్రస్ట్ బోర్డు నియమించలేదని, ధర్మకర్తల మండలి లేకపోవడంతో భక్తులకు సౌకర్యాలు కల్పించే విషయంలో పట్టించుకునే నాథుడే కరువయ్యాడని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు ఆలయాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేయగా, 11 నెలల కింద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సైతం రాజన్న ఆలయాన్ని ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ వేములవాడ ఆలయానికి ధర్మకర్తల మండలి నియామకం చేపట్టకపోవడం బాధాకరమని ప్రతాప రామకృష్ణ అన్నారు. పేదల దేవుడిగా పేరొందిన రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని, బ్రేక్ దర్శనం పేరిట 300 రూపాయలు వసూలు చేస్తూ పేద భక్తులను దోచుకుంటూ, ఆలయాన్ని వ్యాపార కేంద్రంగా మార్చారని విమర్శించారు. వెంటనే భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించి ధర్మదర్శనం చేసుకునే విధంగా చూడాలని కోరారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని ప్రసాద్ స్కీంలో చేర్చి, నిధులు తీసుకురావడానికి ప్రయత్నాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాపోరాటాలకు సిద్ధమవుతున్న సీపీఎం



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు

సిరిసిల్ల రూరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ప్రజాపోరాటాలకు సీపీఎం సిద్ధమవుతోందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని ఆర్ఎంపీ భవనంలో శుక్రవారం సీపీఎం పట్టణ కమిటీ మహాసభలను పట్టణ కార్యదర్శి శ్రీరాం సదానందం అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా పట్టణ కార్యదర్శి శ్రీరాం సదానందం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించాయన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగాం కూడా ఇవ్వలేదన్నారు. బడా పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తోందన్నారు. దేశంలో మతోన్మాద శక్తులను పెంచుతూ తగాదాలను సృష్టిస్తోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు వస్తాయని మోదీ ప్రగల్భాలు పలికారని, 270 మ్యాజిక్ ఫిగర్‌ను కూడా దాటలేకపోయిందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో సీతారాం ఏచూరి ఆధ్వర్యంలో ఇండియా బ్లాక్‌ను ఏర్పాటు చేసి మోదీని కట్టడి చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతోపాటు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడం రమమణ, మాల్లారపు అరుణ్‌కుమార్, ఎగమంటి ఎల్లారెడ్డి, సూరం పద్మ, విమల, గురిజాల శ్రీధర్, సిరిమల్లె సత్యం, ఎలిగేటి రాజశేఖర్, ఉడుత రవి, నక్కదేవదాస్, గుండు రమేష్, ఒగ్గు గణేష్, జిందం కమాలాకర్, బెజుగం సురేష్ తదితరులు పాల్గొన్నారు.